క్లుప్తంగా

ఆపదలో అండగా ఉంటా



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధి, మండలంలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

'ప్రసస్తు'పై శిక్షణ

తిమ్మాపూర్: తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లకు ప్రసస్తుపై రిసోర్స్ పర్సన్ రాపత్తి గణేశ్ ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ ఆదేశం మేరకు శిక్షణ ఇవ్వటం జరిగిందని, పాఠశాల స్థాయిలో నిర్ధారణ అక్టోబర్ 26లోపు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల హెచ్‌ఎంలు, స్పెషల్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారని ఎంఈవో మధుసూదనాచారి తెలిపారు.

వైద్యశిబిరానికి స్పందన

చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పద్మసాని సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు చేసి రక్తనమూనాలు సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ శిబిరంలో పద్మసాని సొసైటీ సూపర్‌వైజర్ లక్ష్మణ్, వైద్యులు హర్షవర్ధన్‌రెడ్డి, కనకయ్య, లింకు వర్కర్ కనుకం మమత ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

రామడుగు: మండలంలోని రంగసాయిపల్లి గ్రామంలో మంగళవారం బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి కట్ల రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మునిగంటి శ్రీనివాసాచారి, మండల శేఖర్, తిరుపతి, శ్రీనివాస్, కనకయ్య, శేఖర్, అభిలాశ్, రాములు, రవి, సందీప్ పలువురు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహీ సేవ ర్యాలీ



హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ నెహ్రూయువ కేంద్రం–రాజాపల్లి యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం అనురాధ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతిరోజు రెండు గంటలు పరిసరాల శుభ్రత కోసం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో యువశక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మునిగాల అశోక్, ఉపాధ్యాయులు, విద్యారులు ఉన్నారు.

పీహెచ్‌సీ సందర్శన

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ క్వాలిటీ టీం ప్రతినిధి వినయ్‌సింగ్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మూడేళ్లక్రితం కేంద్రవైద్య బృందం సందర్శించడంతో నేషనల్ అష్యూరెన్స్ సర్టిఫికెట్ పొందడంతో నిధులు ఎక్కువగా విడుదలయ్యాయి. దీంతో రోగుల సంఖ్య పెరిగి వైద్య సేవలు అందుతున్నాయి. ఈఏడాది సర్టిఫికెట్ కోసం ఆస్పత్రిలో అవుట్‌పేషెంట్స్ రిజిస్టర్, ఫార్మసి, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, వార్డును వినయ్‌సింగ్ పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణతోపాటు అన్నివిభాగాల ఫొటోలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఇతర వివరాలు వైద్యాధికారి శ్రావణ్‌ను అడిగి తెలుసుకున్నారు.

గుంతలు పూడ్చివేత



గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లె నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు బీటీ రోడ్డు గుంతలమయంగా తయారైంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండటంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి గుంతల పూడ్చివేతకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. సొంత ఖర్చులతో మంగళవారం మట్టితో గుంతలను పూడ్చివేశారు. ఈసందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం



వీణవంకలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజిరెడ్డి



కిట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



మాట్లాడుతున్న హుజూరాబాద్ సీఐ తిర్మల్‌గౌడ్



మాట్లాడుతున్న వైస్‌ప్రిన్సిపల్ ఓదెల్‌కుమార్

హుజూరాబాద్: సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని హుజూరాబాద్‌టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకమన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి, వైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సరళ ఝాన్సీరాణి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదెల్‌కుమార్ అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యాటక రంగంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల కోఆర్డినేటర్ రాజేంద్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఈ.రవి, ఎల్.రవీందర్, అధ్యపకులు శ్యామల, ఉమాకిరణ్, మమత, శ్రీనివాస్‌రెడ్డి, రవిప్రకాశ్, శ్రీనివాస్, ప్రశాంత్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

వీణవంక: విద్యార్థి దశలోనే సేవాభావంతో పాటు దేశభక్తి, సామాజిక స్పృహ కల్పించడానికి ఎన్ఎస్ఎస్ ఉపయోగపడుతుందని వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అన్నారు. వలంటీర్లు దత్తత తీసుకొన్న గ్రామంలో మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్య పరుస్తారని, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, రాంమోహన్, శోభన్‌బాబు, జైపాల్‌రెడ్డి, కరుణ, కల్పన, సుమలత, శైలజ, స్వప్న తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్, వీఎస్ఆర్ కళాశాలల్లో రక్తదాన శిబిరం, ర్యాలీ నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్, వీఎస్ఆర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శనిగరపు రజిత, రిజిస్టార్ రాజేశ్వర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషన్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్‌జాన్సన్, డాక్టర్ వీర్యనాయక్, వీఎస్ఆర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి, కోఆర్డినేటర్ హరీష్ ఉన్నారు.

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వలంటీర్లు శ్రమదానం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయులు ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత, సేవా భావం వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ సురేశ్, అధ్యాపకులు గోపాల్, ఇందూర, ఇందిర, రాజమహేందర్, రాజు, మహేశ్వర్, రాధాకృష్ణ, పాల్గొన్నారు.



వీణవంక: మండల కేంద్రం నుంచి నర్సింగాపూర్ వరకు ఫోర్‌లైన్ రోడ్డు పనులు ఏళ్లుగా కొనసాగుతున్నాయి. రూ.29 కోట్ల నిధులతో చేపట్టిన పనులు నత్తనడకన జరుగుతండటంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
బాపురెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈఈ సెల్ నం : 94408 18421

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రాంలీలా విజయవంతం చేయాలి



నూతన కమిటీ సభ్యులతో రాంలీలా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్ గ్రామ పరిధి ఎల్‌ఎండీకాలనీ రాంలీలా మైదానంలో నిర్వహించే విజయ దశమి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కన్వీనర్‌గా కుంట రాజేందర్ రెడ్డి, కో–కన్వీనర్‌గా గవ్వ రాజేందర్ రెడ్డి, సభ్యులుగా కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, గవ్వ రవీందర్ రెడ్డిలను నియమించామన్నారు. ఎప్పటిలాగే ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, ఈసారి వివిధ శాఖల ఉద్యోగులను భాగస్వాములను చేస్తున్నామని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించేందుకు ఉత్సవ కమిటీకి బాధ్యతలు అప్పగించామని తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, కొండల్‌రావు,వీర చంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, మ ల్లేశం, ఎల్లారెడ్డి, రాము, రమేశ్, అనిల్ పాల్గొన్నారు.

చిన్నారులకు అండగా ఉంటా

మానకొండూర్: మానకొండూర్‌లో సోమవారం బావిలో దూకి మృతి చెందిన కోంద్ర ప్రహర్ష కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. చిన్నారులను చూసి చలించిపోయిన ఎమ్మెల్యే అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతురాలి కుటుంబానికి రూ.పదివేలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, జిల్లా నాయకులు గసిగంటి సంపత్, తాళ్లపల్లి సంపత్, యూత్‌నాయకులు సురేశ్, జడల రమేశ్, జె.సునీల్, ప్రేమ్, కె.సుధాకర్, రాహుల్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

శంకరపట్నం: కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండలంలోని కొత్తగట్టు పెద్దమ్మ తల్లి ఆలయాన్ని తొలగించనున్నారు. దీంతో మరోచోట స్థలం కేటాయించాలని ముదిరాజ్‌లు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. గతంలో సర్వేనంబర్ 270లో పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించారు. కొత్తగట్టులో డెబ్బై మంది మత్స్యకారుల కుటుంబాలున్నాయి. ఆలయానికి ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిందని, విగ్రహాలకు అందించలేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. సర్వేనంబర్ 140లోని ప్రభుత్వ స్థలం కేటాయించాలన్నారు. తిరుపతి, ప్రభాకర్, కొండాల్,అనిల్, రాజు, నాగయ్య, సమ్మయ్య, మత్స్యగిరీంద్రస్వామి ఆలయ చైర్మన్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలో పోషణమాసం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం నిర్వహించారు. ఈసందర్భంగా బాలింతలు, గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇశ్రత్ సుల్తానా, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్ శారధ పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

- నేలవాలిన పొట్టదశలోని వరి
- పిడుగుపాటుకు రెండు పశువులు మృతి



వల్భాపూర్‌లో నేలవాలిన వరిని చూపుతున్న రైతు

వీణవంక: ఒక్కసారిగా దంచికొట్టిన వానకు మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్‌రెడ్డి మూడెకరాల్లో సాగు చేసి వరిపంట నేలకొరిగింది. పత్తి, మిరుప రైతులకు ఉపశమనం ఇచ్చినా పలు గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం కురిసిన గాలివానకు పొట్టదశలోని వరి నేలవాలిందని రైతులు బోరున విలపించారు.

చిగురుమామిడి: మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పిడుగులు పడ్డాయి. లంబాడిపల్లి గ్రామానికి చెందిన రైతు నాగెల్లి వీరారెడ్డి కాడెద్దు, ఉల్లంపల్లికి చెందిన రైతు పాడి గేదె పిడుగుపాటుతో మృతి చెందాయి. పశువులు మృతిచెందడంతో రైతులు బోరున విలపించారు. ప్రాణనష్టం జరగలేదని తహసీల్దార్ రమేశ్ తెలిపారు.

శంకరపట్నం: మండలంలో కేశవపట్నంలో భారీ వర్షానికి ప్రధానరోడ్డుపై వరద ప్రవహించింది. కరీంనగర్–వరంగల్ రహదారిపై రాకపోకలకు వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

బఫర్‌జోన్‌లో నిర్మాణాలుంటే చర్యలు

చొప్పదండి: శిఖం భూములలోని బఫర్‌జోన్‌లో నిర్మాణాలుంటే భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత తహసీల్దార్‌కు సూచిస్తామని నీటిపారుదలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. సుధాకిరణ్ అన్నారు. పట్టణంలోని బ్రాహ్మణి కుంట పరిసరాలను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. కుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లపై మంగళవారం వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలపై స్పందించి కుంటశివారును సందర్శించారు. సమగ్ర సర్వే చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని, కుంట శిఖం ఆనుకొని తొమ్మిది మీటర్ల మేర బఫర్‌జోన్ ఉంటుందని, దీని పరిధిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టొద్దని హెచ్చరించారు. వెంట డీఈఈ రూప్లా నాయక్, ఏఈఈలు రఘురాం నాయక్, శ్రీనివాస్, అమర్‌కుమార్, తదితరులున్నారు.



బ్రాహ్మణి కుంట పరిసరాలను పరిశీలిస్తున్న నీటిపారుదలశాఖ అధికారులు

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

హుజూరాబాద్: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. హుజూరాబాద్ ప్రాంతం క్రీడలకు పుట్టిల్లని, ఆటల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎంలు అనురాధ, శోభారాణి, తిరుమల, శ్రీనివాస్, విడెపు శ్రీనివాస్, ఎస్జీఎఫ్ సెక్రటరీలు వేణు, నర్సయ్య, శ్రీనివాస్, చిరుత శ్రీనివాస్, కాల్వ రేణుక, సదానందం, అనిల్‌కుమార్, భాగ్యలక్ష్మీ, జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సారయ్య ఉన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని రాధిక అన్నారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఏడో వార్డులో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యతో కలిసి పర్యటించారు. నిల్వ నీటిని పారిశుధ్య సిబ్బందితో తొలగింపజేయించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా కేసీ క్యాంపులోని మైనార్టీ పాఠశాల విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. మేనేజర్ ఆర్. భూపాల్‌రెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు, శానిటరి జవాన్లు తదితరులు ఉన్నారు.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు



పరీక్షిస్తున్న వైద్యులు ప్రణవ్, జువేరియా, పద్మజ

తిమ్మాపూర్: కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మండలంలోని మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు మంగళ, గురువారాల్లో నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు ప్రణవ్, జువేరియా, పద్మజ సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా క్లినిక్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్షలు చేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారితోపాటు కుటుంబం సంతోషంగా ఉంటుందని, ఆరోగ్యం విషయంలో సంభవించే మార్పులను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలు ఆశాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

✦ **జయహో నిత్య జనగణమన**

జమ్మికుంట: దేశభక్తిని పెంపొందించేందుకు నిత్య జనగణమన కార్యక్రమం దోహద పడుతుందని జయహో నిత్యజనగణమన అంటూ కర్నాటక రాష్ట్రంలోని బీదర్ జైహింద్ సీనియర్ సిటిజన్ అసోషియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ మునిగల్ పేర్కొన్నారు. జమ్మికుంటలో మంగళవారం జరిగిన నిత్య జనగణమన కార్యక్రమానికి ఏడుగురు సభ్యులతో కలిసి హాజరయ్యారు. జమ్మికుంటను స్ఫూర్తిగా తీసుకుని తమ ప్రాంతంలోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

✦ **నేడు ఉచిత వైద్యశిబిరం**

ఇల్లందకుంట: స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం నిర్వహించే గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల హెల్త్ క్యాంపునకు కార్మికులందరూ హాజరై హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎంపీడీఓ పుల్లయ్య తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వారిని వైద్య శిబిరానికి తరలించే విధంగా చూడాలని కోరారు.

✦ **28న జాతీయ లోక్ అదాలత్**

హుజూరాబాద్: ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నామని టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాలకు చెందినవారు 24 నుంచి 28వ తేదీవరకు నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై బి. రాజేశ్ కోరారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు.

✦ **నేడు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్, బేతిగల్, బ్రాహ్మణపల్లి, రెడ్డిపల్లి, ఘన్ముక్కుల, గంగారం, ఎల్బాక, మల్లారెడ్డిపల్లి, దేశాయిపల్లి, కోర్కల్, హిమ్మత్‌నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం పంపిణీ చేయనున్నట్లు మాజీ ఎంపీపీ రేణుకతిరుపతిరెడ్డి తెలిపారు.

✦ **నగదు అందజేత**

చొప్పదండి: పట్టణంలోని ఆరోవార్డుకు చెందిన మున్సిపల్ కార్మికుడు కల్లెపల్లి అశోక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ప్రభుత్వం నుంచి తక్షణసాయం కింద మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు రూ.పదివేలు అందించారు.

ఇల్లందకుంట: మండలంలోని శ్రీరాములపల్లి జీపీ కార్మికుడు చిలుక తిరుపతికి దహన సంస్కారాలకు రూ.పదివేలు మండల పంచాయతీ అధికారి రాజేశ్వర్‌రావురావు అందజేశారు.

✦ **చికిత్స పొందుతూ మృతి**

గన్నేరువరం: మండలకేంద్రానికి చెందిన న్యాత రాజ్‌కుమార్(40)అనారోగ్యంతో మృతిచెందాడు. కుటుంబ సభ్యుడు న్యాత రమేష్ పోలీస్‌స్టేషన్‌లో

సంక్షిప్త వార్తలు

ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తాండ్ర నరేశ్ తెలిపారు.

జమ్మికుంట: పట్టణంలోని దుర్గాకాలనీకి చెందిన కురిసింగ్ సాయికిరణ్ (23)కు ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్య తల్లిగారింటికి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురై సోమవారం రాత్రి పురుగుల మందు తాగాడు. హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని మృతుని తండ్రి మల్లేశ్ ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట టౌన్ సీఐ రవి సీఐ వివరించారు.

రామడుగు: మండలంలోని వెదిర గ్రామ పరిధి వెంకటగిరికి చెందిన విజ్జగిరి శంకరయ్య(65) మానసికస్థితి సరిగా లేక మద్యానికి బానిసై ఈ నెల 19న ఇంటి వద్ద గడ్డిమందు తాగాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు. కుమారుడు గంగయ్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

✦ **రేషన్ బియ్యం పట్టివేత**

సైదాపూర్: అక్రమంగా తరలిస్తున్న 21 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం పట్టుకొని కేస్ నమోదు చేశామని ఎస్ఐ తిరుపతి తెలిపారు. మండలంలోని జాగీర్‌పల్లిలో లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని ఓ ఇంట్లో నిల్వ చేయగా పక్కా సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు.

✦ **అదృశ్యం కేసు**

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన ఏముండ్ల లింగయ్య(70) ఈ నెల 19వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మంగళవారం అదృశ్యం కావడంతో కేసు నమోదు చేశామని రామడుగు పోలీసులు తెలిపారు.

✦ **బీమా చేసుకోవాలి**

జమ్మికుంట: వీధి వ్యాపారులు, మహిళా సంఘం సభ్యులు తప్పనిసరిగా బీమా చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పాత కార్యాలయంలో టౌన వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.

✦ **బెస్ట్ టీచర్ అవార్డులు**

జమ్మికుంట: జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో మంగళవారం ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన బెస్ట్ టీచర్స్ అవార్డుల్లో పట్టణానికి చెందిన గార్డియన్ స్కూల్‌కు చెందిన ఇద్దరు టీచర్లు బాలసాని శోభ, బడుగు మమత ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలోని వేద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ టీచర్ మెండి శిరీష కు యాదగిరి శేఖర్‌రావు అవార్డు అందజేశారు.

✦ **జీవో 25 రద్దు చేయాలి**

జమ్మికుంట: జీవో 25ను ప్రభుత్వం రద్దు చేయాలని అఖిల పక్షం ఉపాధ్యాయ సంఘాల నాయకులు దబ్బెట రవీందర్, ఎబూషి శ్రీనివాస్, బలరాం, రాజక్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎమ్మార్సీలో జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో పని చేస్తున్న ప్రైమరీ స్కూల్ టీచర్స్‌తో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

రామడుగు: పిల్లల సంఖ్యా పరంగా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అసంబద్ధమని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఆర్ శ్రీనివాస్, రవీంద్రచారి అన్నారు. పలు పాఠశాలల్లో మంగళవారం ఎస్టీయూ రాష్ట బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, సాన కిషన్, వెలిచాల వెంకటస్వామిలతో కలిసి ఎస్టీయూ సభ్యత్వాల సేకరణ నిర్వహించారు.

✦ **సన్మానం**

హుజూరాబాద్: హుజూరాబాద్‌రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన పులి వెంకటేశ్‌గౌడ్‌ను మంగళవారం మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షుడు సత్యంగౌడ్ శాలువాతో సత్కరించారు.

రామడుగు: మండలంలోని గుండి గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్‌గా సేవలందించి బదిలీపై వెళ్తున్న లక్ష్మిని మంగళవారం జిల్లా పద్మశాలీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు కమలాకర్ ఘనంగా సన్మానించారు.

✦ **సద్వినియోగం చేసుకోవాలి**

వీణవంక: సఫాయి మిత్ర కార్యక్రమాన్ని పారిశుధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ సూచించారు. చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీపీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ రికార్డుకు సంబంధించి ఎంపీడబ్ల్యూ వర్కర్స్‌తో సఫాయి మిత్ర కార్యక్రమంలో భాగంగా వైద్య సరీక్షలు నిర్వహించారు.

✦ **బోనాల కోలాటంపై శిక్షణ**

గంగాధర: మండలంలోని తాడిజర్రిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, గ్రామానికి చెందిన మల్లికార్జున ఒగ్గుకళాసేవా సమితి ఆధ్వర్యంలో బోనాల కోలాటంపై మహిళలకు శిక్షణా శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. కవిత, ఏదుల మహేశ్వరి కోలాటంలో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.

✦ **మంచినీటి సహాయకులకు..**

రామడుగు: ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీవో రాజేశ్వరీ హాజరై మాట్లాడారు. తాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించే బాధ్యత మంచినీటి సహాయకులపై ఉంటుందన్నారు.

హుజూరాబాద్‌రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ రామ్‌కుమార్, డీఈఈ బాలరాజు, డీఈఈ వసియొద్దీన్ అహ్మద్, ఏఈఈ మౌనిక చేతిపంపుల మరమ్మతు, పైపులైన్ల లీకేజీలు, నీటి నాణ్యతా పరిశీలన, నీటి పరివాహక ప్రాంతం శుభ్రంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు



హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కనుకులగిద్దె గ్రామంలో మహిళా మాతృశక్తి ఆధ్వర్యంలో మంగళవారం బొడ్డెమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ మహిళా మాతృశక్తి గ్రామ అధ్యక్షురాలు లింగాల రజిత, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కంకణాల రమేశ్‌రెడ్డి, లక్ష్మీ, లింగాల నీరజ, జాలి లక్ష్మీ, కవిత, ములుగు రాజేశ్వరి లింగాల లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా: 9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్: రాజశేఖర్ - 9618304759
చొప్పదండి: ముండయ్య - 7997958217
మానకొండూర్: మహేశ్ - 9573106760
హుజూరాబాద్: రమేష్, ACO - 7997958214
టోల్ ఫ్రీ నం.: 1800 425 9899